# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 09 సెప్టెంబరు , 2025 | పేజీలు : 06


## మా భూములు గుంజుకోవద్దని రాస్తారోకో

**ప్రజాపక్షం/మర్రిగూడ:** త్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో చేపడుతున్న భూసేకరణలో భీమనపల్లి గ్రామంలో భూలు కోల్పోతున్న పేద రైతులు భారి సంఖ్యలో హైదరాబాద్ లోని హెచ్ఎండిఏఆఫిస్ లో మా భూముల నుండి రోడ్డు వద్దు అని పాతఅలైన్మెంట్ ద్వారనే రోడ్డు వేయాలని కోరారు. రైతులు 2 గంటలపాటు రాస్తారోకో చేశారు. తమ భూములకు 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న వేలమ దోర పట్ట భూములను కాపాడి, మా పేద చిన్న సన్న కారు రైతుల పొట్ట కొట్టడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో త్రిబుల్ ఆర్ బాదితులు జిల్లా కిశోర్, కాస శంకర్, నారెడ్డి రఘుమారేడ్డి,జిల్లా కృష్ణ, వస్పరి లింగయ్య, శ్రీకాంత్,బాబు,నీల నర్సింహ, నాగేష్, కాస వేంకటయ్య, సత్తయ్య, తుప్పల లింగయ్య,రేవెల్లి సహదేవ్,చిలివేరు లింగయ్య,ఎల్లపల్లి నరేష్, దాసరి అంజయ్య, అశోక్ తదితరులు ఉన్నారు.



# కేంద్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు లోడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్



**ప్రజాపక్షం/నల్లగొండ :** సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని చేసి పటిష్టవంతంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లోడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి 2 లక్షల 70 వేల కోట్లు కేటాయించి సంవత్సరంలో 200రోజులు పనులు రోజుకు రూ.700 కూలీ ఇవ్వాలన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతంలో నడుస్తున్న ఉపాధి హామీ పథకాన్ని పట్టణ, మున్సిపల్ ప్రాంతాలకు విస్తరించి వేయాలన్నారు. ఎస్ సి, ఎస్ టి,బీసీ ఐదుగు బలహీన వర్గాలపై, మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టి వారికీ రక్షణ కల్పించాలాన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ అత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు జరిపి వ్యవసాయ కార్మిక కుటుంబానికి రూ. 12వేలు ఇవ్వాలన్నారు.సామాజిక పెన్షన్లను నాలుగు వేలకు, వికలాంగుల పెన్షన్ ఆరు వేలకు పెంచాలి. అర్హత కలిగిన వారందరికీ పెన్షన్లు మంజూరు చేసి వ్యవసాయ కార్మికులకు 50సంవత్సరాలు పైబడిన వారందరికీ నెలకురూ లో వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. అదేవిదంగా పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలి. ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం అందించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు విరస్వామీ, నాయకులు సుజాత,విజయ,దోటి పందరి, మహేందర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చిట్యాల:** వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కమిటి సభ్యులు లొడంగి శ్రవణ్కుమార్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కార కోసం స్థానిక తహసిల్దార్కు సోమవారం పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించిన సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి రూ. 2లక్షల 70వేల ఓట్లు కేటాయించి సంవత్సరంలో 200 పని దినాలు కల్పించాలని అన్నారు. పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని శ్రవణ్ కుమార్ అన్నారు. వినతి పత్రాన్ని సమర్పించిన వారిలో పార్టీ మండల శాఖ కార్యదర్శి ఎండి అక్బర్, నాయకులు జిల్లా సత్యం, దేశగాని బాలరాజు, బొల్లూరి లింగయ్య, ఏళ్ళ రవి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మోగిళ్ళ వెంగలయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, బికేఎంయూ మండల అధ్యక్ష కార్యదర్శులు శంకర్నాయక్, లాలయ్య, నాయకులు ధులియా, యాదయ్య, కృష్ణారెడ్డి, రాంరెడ్డి, ఎల్లమ్మ, బాలమ్మ, హనుమంతు, శ్రీరాములు, కృష్ణయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నాంపల్లి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నేరల సైదులు అన్నారు. సోమవారం నాంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి బుషిపాక యాదయ్య, కానుగుల మహేష్,దామెర రమేష్, ఎస్.కె సైదులు, కోరే యాదయ్య, ఊరే నరసింహ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నార్కట్పల్లి:** వ్యవసాయ కార్మికులకు, పేదలకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం చేసి ఉపాధి హామీ పథకం తో పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లోడింగిశ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలువు మేరకు స్థానిక తహసిల్దార్ కు మెమొరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు వెంపడి శ్రీనివాస్, అధ్యక్షులు వంగాల నాగయ్య,ఎల్లయ్య, గద్దపాటి శ్రీశైలం, సిరిపంగి లింగస్వామి,వంగాల యాదయ్య పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/చండూరు:** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని 2,70,000 కోట్లు కేటాయించి 200 రోజులు పని దినాలు కల్పించి రోజు వారు వేతనం 700 రూపాయలు ఇవ్వాలని పట్టణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని బికెఎంయు నియోజకవర్గ కార్యదర్శి చెడుబుద్ధి ఉషయ్య డిమాండ్ చేశారు. బికెఎంయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు ఈ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి,అధ్యక్షులు ఇరిగి సంజీవ,దొటి బిక్షం ,గడ్డం లింగయ్య, కొండపల్లి వెంకటయ్య,పల్లె నరసింహ,కాశమల్లే శీను, చంద్ర మౌళి, పురాణం లింగయ్య, పాంపాటి వెంకటయ్య,నాగుల సత్తయ్య, వెంకన్న పాల్గొన్నారు.










## విద్యార్థినులను అన్ని రకాలుగా తీర్చిదిద్దాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/నల్లగొండ( గుర్రంపోడు):** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో చదివే విద్యార్థినులను అన్ని రకాలుగా తీర్చిదిద్దాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.సోమవారం ఆమె గుర్రంపోడు కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదిని, డైనింగ్, పరిసరాలను, వాష్ ఏరియా,పరిశుభ్రతను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో గడ్డి పెరగకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు అనారోగ్యం పాలు కాకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి తరగతి విద్యార్థిని చదువుతోపాటు, ఇతర అంశాలలో చురుకుగా ఉండే విధంగా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కేజీబీవీఎస్ ఓ విజయకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో చదువుకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలు,జవాబులు అడిగారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగుల సంఖ్య,, ఏఎన్ సి, ప్రసవాలు, సీజనల్ వ్యాధులు, తదిత అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారం, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఎక్కువ దరఖాస్తులు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు.దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులను కలిసి మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయో లేవో అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అనారోగ్యం పాలు కాకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో తాహసిల్దార్ సరోజ పావని,ఇంచార్జ్ ఎంపీడీవో సంగీత డిప్యూటీ తాహసిల్దార్ కత్తుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## 83 మంది జిపిఒలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాల్లో 83 మంది గ్రామపాలన అధికారులను ప్రభుత్వం కేటాయించిందని సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ అన్నారు. గతంలో రెవెన్యూ శాఖలో వీఆర్వో, వీఆర్ఏలుగా పనిచేసిన వారిని ప్రభుత్వం అర్హతలను బట్టి నియమించిందని అన్నారు. మండలంలో 15క్లస్టర్లు ఉండగా 16 మందిని, అడవిదేవులపల్లిలో నాలుగురిని, అనుములలో ఏడుగురిని, దామరచర్లలో 8మంది, మాడ్గులపల్లిలో 9మంది, నిడమనూరులోల 8మందిని, పెద్దవూరలో 8మందిని, తిరుమలగిరి(సాగర్)లో 8మందిని, త్రిపురారంలో 9మందిని, వేములపల్లిలో ఆరుగరిని ప్రభుత్వం కేటాయించిందన్నారు.



## బాణోతు మస్రు మృతి బాధాకరం

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** బాణోతు మస్రు మృతి చాల బాధకరమని ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, అడిషనల్ సెక్రటరీ వి.సైదానాయక్ లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని భీక్యతండా మాజీ సర్పంచ్ బాణోతు అంబేద్కర్ మాతృమూర్తి బాణోతు మస్రు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మంజు నాయక్, గోపాల్‌నాయక్, హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి, ఇర్ల సీతరాంరెడ్డి, నాన్‌రాజ్, సాగర్‌రెడ్డి, లతీఫ్, నాగప్రసాద్, అంబేద్కర్, రెడ్యనాయక్, రామోజీనాయక్ పాల్గొన్నారు.


## ఉచిత వైద్యశిబిరం



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** యువజన కాంగ్రెస్ తుంగతుర్తి నియోజక వర్గ అధ్యక్షుడు కోరుకొప్పుల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కామినేని ఆసుపత్రి వారి సహకారంతో బందరామారం గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంప్‌లో గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొని వారి ఆరోగ్య సమస్యలను, కామినేని ఆసుపత్రి నుండి వచ్చిన డాక్టర్లు వరుణ్, శ్రీకర్, ఆమెతి సుల్తానా వద్ద చూపించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్ది కృష్ణమూర్తి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొమ్ము జోహార్, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్‌చారి, యువజన కాంగ్రెస్ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షుడు రంజిత్ పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూం ఇండ్లు పంపిణీ చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** అర్హులైన వారందరికి నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేయాలని సోమవారం సూర్యాపేట తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట పట్టణం, రూరల్ మండలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన వారికి ఇవ్వకుండా ఉండడం వల్ల నిరుపయోగంగా ఉండి శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. ఈ ధర్నాలో నాయకులు చెరుకు ఏకలక్ష్మి, మేకనబోయిన శేఖర్, కొప్పుల రజిత, ఎల్గూరి గోవిందు, మద్దెల జ్యోతి, పిండిగ నాగమణి, చిట్లంకి యాదగిరి, మేరెడ్డి కృష్ణారెడ్డి, మేకనబోయిన సైదమ్మ, మండది రాంరెడ్డి పాల్గొన్నారు.



# క్షయ రహిత సమాజమే లక్ష్యం ...



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** క్షయ వ్యాధి రహిత సమాజమే ముక్త్ భారత్ లక్ష్యమని హుజూర్‌నగర్ మండల వైద్యాధికారి డా.వేణుగోపాల్ నాయక్ అన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం హుజూర్‌నగర్ లోని సిపిఎమ్ పార్టీ కార్యాలయంలో చాతి ఎక్స్‌రే శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డా. వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ క్షయ వ్యాధిని త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభించడం దేశం మొత్తాన్ని క్షయ వ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్ భారత్ యొక్క లక్ష్యం అని తెలియజేశారు. రెండు వారాలకు మించి దగ్గు,బరువు తగ్గడం,తేమడలో రక్త జీరలు రావడం రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీ గా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం,టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్,మాధవరెడ్డి,ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ,ఉదయగిరి శ్రీనివాస్,విజయశ్రీ, మమత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలంటు ధర్నా



**ప్రజాపక్షం/కోదాడ:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను అద్యుడైనటువంటి బాలగంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీ ఫ్లెక్సీలను సిబ్బందితో తొలగించి అవమానపర్చిన మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటి, మండప నిర్వాహకులు, హిందు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కోదాడ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటి అధ్యక్షులు కనగాల నారాయణ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సందర్భంగా వినాయక శోభయాత్రకు స్వాగతం, వీడ్కోలు పలకడానికి ఏర్పాటు చేసిన వేదికలపై ఉత్సవ కమిటి సభ్యులు, అఖిలపక్ష నాయకులు, హిందు సంఘాలను సంప్రదించకుండా ప్రోటోకాల్ పాటించక పోగా వినాయకుడి ఫోటోతో కూడిన దేశ నాయకుల ఫ్లెక్సిని కాంగ్రెస్ నాయకుల మాటలు విని దౌర్జన్యంగా కమిషనర్ తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వారం రోజుల్లో బాధ్యులపై చర్యలు తీసుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగాచార్యులు, సీతారామిరెడ్డి, నవీన్, పుల్లారావు, సతీష్, నాగేశ్వరరావు, వీరబాబు, లక్ష్మణ్, యాదవేణు, మహేష్ పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం రోజున మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని వారు మాట్లాడుతూ ఇరవై సంవత్సరాల క్రితం పేదల ఇండ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన భూమికి పట్టాలు పంపిణీ చేయకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఎన్ని రకాల ఆందోళనలు చేసినా ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వకపోతే, ప్రజలందరినీ సమీకరించి గుడిసెలు వేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. పదిహేనున్నర ఎకరాల భూమిలో ఇప్పటికే గ్రామ పంచాయతీ భవనం, రైతు వేదిక భవనం, పల్లె ప్రకృతి వనం, క్రీడా మైదానంతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు స్థలం కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గంగాపురం భాస్కర్, పాకాల నర్సింహ్మా, శిరసు ఇద్దయ్య, కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, పార్వతమ్మ, ప్రమీల, లోడె విష్ణుమూర్తి, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ లైట్ మోటార్ వెహికిల్స్, ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ డ్రైవర్ ఏడీఆర్ బాబాయ్ గత నెల 24న మృతిచెందారు. సంఘం గౌరవ అధ్యక్షుడు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయీద్ పిలుపు మేరకు సభ్యులు సేకరించిన రూ.20,600 సోమవారం కుటుంబసభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా సయీద్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న సభ్యులకు సంఘ నాయకులు అండగా ఉండాలన్నారు. సభ్యులు కలిసికట్టుగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షుడు షేక్ సయ్యద్, అఫ్జల్‌అలీ, పాషా, షఫీ, చోటు తదితరులు ఉన్నారు.





## ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజాపక్షం/చిట్యాల:** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నల్లగొండ జిల్లా చిట్యాల వనిపాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను సహ ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు సోమవారం ఘణంగా సన్మానించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలకు చెందిన దంతూరి సైదులుగౌడ్, గంప రవిందర్‌రెడ్డిలను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలకు చేస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణాల శీనయ్యచారి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య, ఉపాధ్యాయ బృందం జ్యోతి, నర్సింహ్మా, నజీరున్నీసా, విజయ, కవిత, మహేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పల్లెనిద్ర

**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండలంలోని వర్టూరులో మంగళవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొనున్నారు. పల్లెనిద్రలో భాగంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నారు. గ్రామ దళితవాడలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ చేసి వారితో పాటు సహపంక్తి భోజనం చేసి, అక్కడే బస చేయనున్నారు. రాత్రి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి, బుధవారం ఉదయం లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా ముగ్గు పోసి భూమి పూజ చేయనున్నారు. అనంతరం మోటకొండూరు మండల కేంద్రంలో మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి ఎంతవరకు వచ్చిందో తెలుసుకొని, గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యారంగంలో దోపిడిని అరికట్టి పూర్తిస్థాయిలో సమానమైన నాణ్యతతో కూడిన ఉచిత విద్యను అందించాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు అన్నారు. సోమవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని అన్నారు. అందరికి సమానమైన ఉచిత విద్యను అందించాలన్నారు. కార్యక్రమంలో మచ్చ వంశీ, రవికుమార్, అభి, మనోజ్, అంజి, మహేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్య, వైద్యం అందించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రజలకు పాలకులు ఉచితంగా విద్యా, వైద్యం అందించాలని ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాథమిక అవసరాల్లో విద్యా, వైద్యం అనేది అత్యంత కీలకమని అలాంటి విద్యా, వైద్యం నేడు ప్రజలకు అందని ద్రాక్షలా మారిందన్నారు. పాలకులు వాళ్ల స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలకు అందించాల్సిన ప్రాథమిక సదుపాయాలను కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేసి రాష్ట్రాన్ని, దేశాన్ని ఏలుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పోతుగంటి కాశీ, రవినాయక్, శ్రీరాములు, వస్కుల సైదమ్మ, పరంగిరాము, ముండ్లగిరి, కాంతయ్య, వజ్రగిరి అంజయ్య, పాదూరి గోవర్ధన్, అరుణ, నాగేశ్వర్‌రావు, భరత్, కిరణ్ పాల్గొన్నారు.

## మహిళల నిరసన, ధర్నా



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** తుంగతుర్తి మండల కేంద్రంలో సోమవారం బిఆర్‌ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మహిళలు నిరసన, ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే బతుకమ్మ చీరలు ఇవ్వాలని, ప్రతి మహిళకు రూ.2500 ఆర్థిక సహాయం అందించాలని, కళ్యాణలక్ష్మిలో తులం బంగారం ఇవ్వాలని, రూ.12వేలు ఆత్మీయబరోసా క్రింద ఇచ్చి కాలేజీ ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు తునికి లక్ష్మి, తాటికొండ సోమలక్ష్మి, పులుసు ఇందిరమ్మ, గోల్కొండ లింగమ్మ, పాల్వాయి ప్రియాంక, పోలెపాక ఉపేంద్ర, గుగులోతు కాంతమ్మ పాల్గొన్నారు.

## డాక్టర్‌గా డి.భార్గవి బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్‌గా డి.భార్గవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఆలేరు మండలం సారాజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వహించి డిప్యూటేషన్ పై అడ్డగూడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ డి.భార్గవి మాట్లాడుతూ అడ్డగూడూరు మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ భార్గవిని హాస్పిటల్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న గ్రామస్తులు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండలంలోని శేరిగూడెం గ్రామానికి చెందిన పెనువెల్లి సురేష్ గత రెండు నెలల క్రితం అనారోగ్యానికి గురై మృతి చెందారు. మృతునికి ఇద్దరు చిన్నారులు భార్య కలదు.నిరుపేద కుటుంబం కావడంతో వారికి గ్రామస్తులంతా కలిసి సమకూర్చిన రూ.47,000 ఆర్థిక సహాయం సోమవారం అందజేసి మానవత్వం చాటుకున్నారు. అదేవిధంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కర్తాల స్వామికి రూ.23,000 ఆర్థిక సహాయం అందజేశారు.

## స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు సోమవారం బెల్ ఇంటిగ్రేషన్ హైదరాబాద్ కంపెనీ వారు స్కూల్ బ్యాగులను ఉచితంగా అందజేశారు. అనంతరం విద్యార్థులకు స్నాక్స్‌ను కూడా అందజేయడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గౌసుద్దీన్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటిలో భాగంగా బెల్ ఇంటిగ్రేషన్ సంస్థ వారు వెల్మజాల జెడ్పి హెచ్ఎస్‌ను ఎంచుకోవడం సంతోషకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రేణుక, మాజీ చైర్మన్ మాధవి, పాఠశాల సిబ్బంది, బెల్ ఇంటిగ్రేషన్ సంస్థ టీం సభ్యులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలో సోమవారం ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్‌ను జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్ ఆవిష్కరించి మాట్లాడారు. యూనియన్ కోసం సమిష్టి కృషి చేయాలని, ఎక్స్‌పోకు వచ్చి వృత్తిలో అధునాతన నైపుణ్యత పొందాలని, ఇట్టి అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లా హరిరెడ్డి, దశరథ, బాషమల్లు సంతోష్‌కుమార్, ఉపేందర్, నామని అశోక్, రుద్ర గణేష్, నాగటి యాదయ్య ఉన్నారు.



## వలిగొండ మండలంలోని సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండల సిపిఐ ఆధ్వర్యంలో మండలంలోని ప్రధాన సమస్యలు పరిష్కరించాలని వలిగొండ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వరికి ఎకరాకి రూ.30 వేల ఇవ్వాలని, పత్తికి ఎకరాకి రూ.50 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవలే కురిసిన వర్షాలకు చెదిరిపోయిన రోడ్లను మరమ్మత్తులను చేయాలని, గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనలో చాలా సమస్యలు పేరుకుపోయాయని, ప్రధానంగా వీధిలైట్లు, శానిటైజర్, సమస్యలను పరిష్కరించాలని, గత 15 రోజుల నుండి యూరియా దొరకక రైతాంగం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫెర్టిలైజర్ షాపుల ముందు సొసైటీ ముందు రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తున్నారని అన్నారు. వెంటనే సొసైటీల ద్వారా యూరియ సరఫరా చేయాలని తహసిల్దార్ జి.దశరథకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు



బోడ సుదర్శన్, మండల పార్టీ కార్యదర్శి సలిగంజి వీరస్వామి, రైతు సంఘం నాయకులు ఎలగందుల అంజయ్య, జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్, బాలగణ సత్యనారాయణ, నరిగే యాదయ్య, కట్ల యాదగిరి, పులి మల్లేశం, బత్తుల బిక్షపతి, చేగురి పాప య్య, కోయగుర్ రాముల్లు, పోశబోయిన బొందయ్యా, పూడూరి అశోక్, వడ్డేపల్లి లక్ష్మ మ్మ పాల్గొన్నారు.

## వీధి కుక్కలతో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి!



**ప్రజాపక్షం/ హాలియా:** వీధి కుక్కల విషయంలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా విద్యాధికారి, మండల ప్రత్యేక అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. సోమవారం హాలియా ఉన్నత పాఠశాలలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. ప్రస్తుతం వీధి కుక్కలతో జరుగుతున్న ప్రమాదాలు విద్యార్థుల తల్లిదండ్రులను భయాందోళనలకు గురిచేస్తున్నాయని చెప్పారు. విద్యార్థులు వీధుల నుంచి వచ్చే సమయంలో గుంపులుగా వచ్చే వీధి కుక్కల నుంచి జాగ్రత్తగా వ్యవహరించాలని ఒకరిద్దరి విద్యార్థులు ఉన్నప్పుడు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. కుక్క కాటు వేస్తే వచ్చే రేబీస్ వ్యాధి చాలా ప్రమాదకరమని అందువలన ప్రతి ఒక్కరూ కుక్కల విషయంలో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. వీధి కుక్కలు కరిచినప్పుడు ఐదు నుంచి పది నిమిషాల లోపు చల్లని నీటితో కడిగి కార్బాలిక్ యాసిడ్ కలిగిన సబ్బుతో శుభ్రం చేయాలని తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, ఎంఈఓ గుండా కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ విధానంతో మిగతా కులాలకు అన్యాయం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిఓ99 రోస్టర్ పాయింట్ విధానం వల్ల ఎస్‌సి గ్రూప్3లోని మాల దాని అనుబంధ 26 కులాలకు అన్యాయం జరుగుతుందంటూ నల్లగొండ జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులుఆధ్వర్యంలో సోమవారం జిల్లా జిల్లా కలెక్టర్‌కు వినతి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి మాల,దాని అనుబంధ కులాలలో మెరుగైన ప్రయోజనం పొందిన కులమంటూ జస్టిస్ షమీమ్ అక్తర్ రిపోర్టు ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణ చేపట్టి మమ్మల్ని కేటగిరి 3లో 26 కులాలుగా పొందుపరిచారని తెలిపారు. వాస్తవానికి సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం జనాభా లెక్కల ప్రకారం శాస్త్రీయంగా ఆధారాలతో వర్గీకరణ జరగాలి, ఇవేమి లేకుండా ఏకపక్షంగా వర్గీకరణ చేయడం జరిగిందన్నారు.జిఓ నెం. 99ని సవరించే



విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి గ్రూపు3 లోని అనుబంధ 26 కులాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి లింగమయ్య, ఎన్నమల్ల అనిల్, తెలగమల రవీందర్, పి. ఆనంద్ కుమార్, ధారా శంకర్, గండమల్ల శ్రీనివాస్, తెలగమల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంచాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** సిఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవీ చేపట్టి 22 నెలలు గడిచినా ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులకు పెన్షన్ పెంచకూండ ఘోరమైన మోసం చేశారని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ అన్నారు. పెన్షన్ పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి,చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధి



కారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ 4వేల నుండి రూ 6వేలకు పెంచుతామని, అలాగే వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ 2వేల నుండి రూ 4వేలు పెంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి రాష్ట్ర సమన్వయకర్త జానకి రామయ్య చౌదరి,ఎంజెఎఫ్‌రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ,ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ,పెరిక శ్రీనివాస్,రెడ్డిమాస్ ఇందిరాచౌదరి,ఎండి హైమద్ ఖాన్,చిలుముల జలంధర్ పాల్గొన్నారు.



## ఘనంగా గురుపూజోత్సవం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని కక్కిరేణి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవాన్ని పురస్కరించుకోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బి.ఉపేందర్ మాట్లాడుతూ ప్రపంచాన్ని సరైన కోణంలో చూపించే జ్ఞాననేత్రమే అక్షరమని అన్నారు. అదేవిధంగా సామాజిక కార్యకర్త వేముల సైదులు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువు అంటే వెలిగే దీపం లాంటి వారని విద్యార్థులకు ఉపాధ్యాయులు వెన్నుముక లాంటి వారని, తల్లిదండ్రుల తరువాత గురువు స్థానం ఎంతో విశిష్టమైందని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ చిల్ల ప్రేమలత, మురళీకృష్ణ, గ్రామ పెద్దలు పిట్ట రాంరెడ్డి, ఉపాధ్యాయులు గణేష్, గోపాల్‌రెడ్డి, కృష్ణయ్య, స్వర్ణలత, తనుశ్రీ, తల్లిదండ్రులు గుండాల మల్లేష్, వేముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## యూరియా టోకెన్ల పంపిణీ



**ప్రజాపక్షం/నూతనకల్** : మండల కేంద్రంలో మన గ్రోమోర్ సెంటర్ వద్ద రైతులు యూరియా కోసం పడుతున్న అన్నదాతకు యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. అరకొరగా వస్తున్న యూరియాను దక్కించుకోవాలని రైతులు ఉదయం నుండి యూరియా షాపుల ఎదుట బారులు తీరుతున్నారు. రైతులు ఎక్కువ ఉండడంతో అధికారులు టోకెన్లు ఇచ్చి పంపిణీ చేస్తున్నారు. చాలా మంది రైతులు యూరియా లభించక అసంతృప్తితో వెనుదిరుగుతున్నారు. సోమవారం నూతనకల్ మండల కేంద్రంలో స్థానిక పోలీసు స్టేషన్ ఎదుట రైతులు టోకెన్ల కోసం బారులు తీరారు. టోకెన్లు తీసుకొని మన గ్రోమోర్ ఎదుట క్యూలైన్‌లో నిలబడి రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతులకు సరిపడేంత యూరియా ఉండాలని రైతులు రోడ్డుపై ధర్నా చేశారు.

## విధుల్లో చేరిన గ్రామ పాలన అధికారులు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి సమస్యలను రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే ఉద్దేశంతో రిక్రూట్ చేసిన గ్రామ పాలన అధికారులు పోచంపల్లి మండల వ్యాప్తంగా కేటాయించిన వివిధ గ్రామాలలో సోమవారం విధుల్లో చేరారు. ఈ మేరకు ఎమ్మార్వో కార్యాలయంలో రిపోర్టింగ్ చేశారు. భూ సమస్యల పరిష్కారము రెవెన్యూ రికార్డ్స్, అపరిష్కృతంగా ఉన్న అనేక రకాలైన రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు వీరు విధులు నిర్వహిస్తారని ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇంద్రియాలకు కృష్ణ, పెద్ద రావులపల్లికి ఖయ్యూం, జలాల్ పురంకు శ్రీనిధి, వంక మామిడికి రాజేందర్, జిబ్బలపల్లికి జి.శ్రీశైలం పోచంపల్లికి జ్యోతి, రేవనపల్లికి పారిజాత, జూలూరుకు మమత, దేశ్ముఖికి శ్రీశైలంలను అపాయింట్ చేశారు. ప్రత్యేకంగా ప్రభుత్వంచే నియామకమైన వీరు ప్రజల నుంచి సమస్యలను తీసుకొని వాటి పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తారు. డిప్యూటీ తాసిల్దారు నాగేశ్వరరావు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకట్ రెడ్డి తదితర అధికారులు వారికి అభినందనలు తెలిపారు.



# రైతులందరికీ సరిపడా యూరియా అందించాలి

## సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నాలు



**ప్రజాపక్షం/మోత్కూర్ :** పంటలకు కావలసిన యూరియా కొరత నివారించి రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపుమేరకు సిపిఐ మోత్కూరు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మోత్కూరు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ధర్నా ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత నివారించి రైతులకు సరిపడా యూరియా మార్కెట్లో లభించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని, ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు వ్యవసాయ అధికారులచే సర్వే చేయించి పత్తి పంట నష్టపోయిన వారికి ఎకరానికి రూ.50 వేలు, వరి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30 వేలు చొప్పున రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పుల్కారం మల్లేష్, గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బుష్పాక నరసింహ, వల్లపు అంతయ్య, ఎర్రబాబు, మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మొగుళ్ల తిరుపతిరెడ్డి, దొండ ఎల్లయ్య, దొండ రాములు, పోచం కన్నయ్య, పెండం వెంకటేశ్వర్లు, గొలుసుల యాదగిరి, తాడూరు లక్ష్మీ నరసయ్య, మాదూరి సోమిరెడ్డి, పరశురాములు, గంగదేవి చంద్రయ్య, పుల్కరం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎం) :** భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూర్ మండలంలో ఉన్న పలు సమస్యల పైన మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులకు సరిపడా యూరియా ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో వర్షాల కారణంగా రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న బిక్కేరు వాగు పై హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మించాలని, బునాదిగాని కాలువకు ఆత్మకూరు మండలంలో ప్రారంభించినప్పటికీ మిగతా మండలాల్లో భూసేకరణ చేసి త్వరగతిన కాల్వ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నరసయ్య, మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, మండల సహాయ కార్యదర్శి మహమ్మద్ నయీమ్, మండల కార్యవర్గ సభ్యులు యాస బుచ్చిరెడ్డి, జక్క దయాకర్ రెడ్డి, జెల్ది రాములు, సోలిపురం లింగారెడ్డి, గుర్రం రాజమణి, కసరబోయిన సత్తయ్య, బొబ్బల లాల్ రెడ్డి, మారుపాక అంజయ్య, కల్వల నరసయ్య, ఆత్మకూరు పట్టణ కార్యదర్శి మజ్జిగ నరసయ్య, మండల కౌన్సిల్ సభ్యులు నరసింహ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఆలేరు :** రైతులకు సరిపడా యూరియా సరఫరా మంజూరు చేయాలని, నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే యూరియా కొరత ఏర్పడ్డదన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ ఆంజనేయులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దారవోదయ, పోతు ప్రవీణ్, సీత నర్సయ్య, సీత చంద్రయ్య, మాటూరు జానమ్మ, దానయ్య, పల్లె వెంకటయ్య, యాకూబ్, వీరయ్య, నరసింహులు ఉన్నారు.

**ప్రజాపక్షం/గుండాల;** రైతులకు సకాలంలో యూరియాను అందించాలని సోమవారం గుండాల మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర, మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్యలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని ఎండగడుతూ యూరియా కొరతను నివారించకుండా నానో యూరియాను అందుబాటులోకి తెచ్చి రైతులపై అధిక భారాన్ని మోపుతుందని అన్నారు. తహశీల్దార్‌కు మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు దయాకర్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు శ్రీను, స్వామి, వెంకన్న, బక్కయ్య, యాదయ్య, జోసఫ్, స్వామి, బిక్షం, చంద్రయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ బండి జంగమ్మ పెరబోయిన మహేందర్‌లు మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్నప్పటికీ రైతులకు యూరియా అందించడంలో కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి పార్టీ విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కాలేపల్లి మహేందర్, పట్టణ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యులు పెరబోయిన పెంటయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు పెరబోయిన బంగారు, సుబ్బులు నరసయ్య, ఆరె పుష్ప, బండపల్లి నరసయ్య, బోదాసు స్వామి, మునుకుంట నరసమ్మ, గోపగాని రాజు, కోకల రవీందర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ రామన్నపేట:** రైతులకు యూరియా కొరతను నివారించి సకాలంలో అందించాలని సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ అన్నారు. సోమవారం సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ, రైతు సంఘం నాయకులు ఎర్ర భిక్షపతిలు మాట్లాడుతూ గత 15రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో పంటకు పురుగులు పట్టాయని, వాటి నివారణకు యూరియాను తగిన సమయంలో సరఫరా చేయకపోవడంతో పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎర్ర రమేష్‌గౌడ్, బాలగోని మల్లయ్య, రచ్చ యాదగిరి, గంగాపురం వెంకటయ్య, వీరమల్ల వెంకటయ్య, పెండెం రవీందర్, ఏనూతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల సిపిఐ ఆధ్వర్యంలో రైతులకు యూరియా కొరతను నివారించాలని, అకాల వర్షాలతో దెబ్బతిన్న పత్తి, వరి పంటల రైతులకు పంట నష్టపరిహారం అందచేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి స్థానిక ఎమ్మార్వోకు సీపీఐ నాయకులు మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య, సహాయ కార్యదర్శి గుంటిపల్లి సత్తయ్య, సీనియర్ నాయకులు కలకుంట్ల సత్యనారాయణ, నాగపూరి నర్సింహులు, పక్కిరా నాయక్, మండల నాయకులు సిద్ధి నరసింహ చారి, బాణోత్ పీక్కి, భూశి శ్రీను, సిఎచ్ కైలాసం, బొట్టు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికీ సరిపడే అంత యూరియా అందించాలని, రైతులకు యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన సోమవారం మోటకొండూరు తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన




ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని తహసిల్దార్ నాగ దివ్యకు పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, సహయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు ముసుగు పెంటారెడ్డి, బోల్ల శీను, పల్లె వెంకన్న, ఎండి శంషుద్దీన్, మంచాల రాధమ్మ, పశువుల నర్సింహా, గ్రామ శాఖ కార్యదర్శి జీవికలపల్లి పాండు, బొంగుభిక్షం, శనిగల భాగ్యమ్మ, సూదగాని వెంకన్న, పల్లె శీను, రాపాక ఉమా పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి చేడే చంద్రయ్య డిమాండ్ చేసారు. అలాగే అడ్డగూడూరు గోవిందపురం గ్రామాల మధ్య ఉన్న నక్కల వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి కోరారు. సిపిఐ జిల్లా కమిటీ పిలుపు మేరకు సోమవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఐ అడ్డగూడూరు మండల కౌన్సిల్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమం సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్ అధ్యక్షతన జరిగింది. తహసీల్దార్ శేషగిరిరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రేకల శ్రీనివాస్, శాంతి కుమార్ మండల కౌన్సిల్ సభ్యులు, కందుకూరి వెంకన్న, బెల్లి శ్రీకాంత్, చెడే నాగేష్, నాగిరెడ్డి, గూడేల్లి యాదయ్య, యాట రామచంద్ర శీలం వెంకన్న, చెడే సుందరయ్య, వెంకన్న, సురేష్, నాగార్జున్, మారయ్య, నక్క మల్లయ్య, లింగయ్య యానాల లింగారెడ్డి, ఎడ్ల వెంకటయ్య, బవరోజు శంకరయ్య, పల్స వెంకటయ్య, బొంగు మాయవెల్లి, కందుకూరి సోమయ్య పాల్గొన్నారు.

## శివన్నగూడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల పరిధి లోని శివన్నగూడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఏర్పాటు చేయాలని మాజీ ఎంపిపి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజు గౌడ్‌కోరారు.సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసిన వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని గత రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేయడం జరిగిందన్నారు, ఓపి పెరుగుతుండడంతో గత కొన్ని రోజుల క్రితం 30 పడకల ఆసుపత్రిని 50 పడకలుగా పెంచుతూ జీవో జారీ చేశారు. రెండు వైద్య కేంద్రాలు ఒకేచోట ఉండడం చట్ట విరుద్ధం అని భావించిన అప్పటి ప్రజాప్రతినిధులు అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శివన్నగూడ గ్రామానికి తరలించినట్లయితే పరిసర గ్రామాలైన ఖుదాబక్ష్‌పల్లి, వెంకే పల్లి, చర్లగూడెం,రాంరెడ్డిపల్లి, నర్సిరెడ్డి గూడెం,అంతంపేట,ఇందుర్తి,కొట్టాల,నామపురం, సరంపేట,లెంకలపల్లి గ్రామాలలో సుమారుగా 30 వేల మంది పేద ప్రజలకు వైద్య సదుపాయం అందుతుందనే ఉద్దేశంతో శివన్నగూడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానం చేసి అప్పటి అధికారులు ఉత్తర్వులు జారీ జారీ చేశారు.అంతలోనే ప్రభుత్వం మారడంతో ఇప్పటివరకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేకపోయారు కావున ఇప్పటికైనా పై విషయాన్ని పరిశీలించి వీలైనంత తొందరగా శివన్నగూడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

# 10న సురవరం సంస్మరణ సభ







**ప్రజాపక్షం/చండూరు:** నల్లగొండ పట్టణంలోని జివిల్ గార్డెన్ లో సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి,నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సమస్మరణ సభను లో అని వర్గల ప్రజలు,పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు మేధావులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్సీ నెల్లికంటి సత్యం కోరారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను ఈనెల11 నుండి 17 వరకు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశానికి మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య,మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్,జిల్లా కౌన్సిల్ సభ్యులు తిప్పర్తి రాములు,మండల సహాయ కార్యదర్శిలు బొడ్డు వెంకన్న,మండల కార్యవర్గ సభ్యులు బరిగెల వెంకటేష్,బండమీది వెంకన్న,జెల్లా శీను,కర్నాటి వెంకన్న,సిహెచ్ ఉషయ్య,గంట రమేష్, శాఖ కార్యదర్శిలు పల్లె నర్సింహ, చివర్ల లింగస్వామి, పరమేశ, బిక్షం, చీకటిమమీడి యాదయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మాజీ పార్లమెంట్ సభ్యుడు, కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ ఈనెల 10న నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డు జీఎల్ గార్డెన్‌లో మధ్యాహ్నం 2గంటలకు జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు సానుభూతిపరులు, మేధావులు అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల కార్యదర్శి రామలింగం, మండల సమితి సభ్యులు బిల్లా కనకయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయ్యద్, నాయకులు వల్లపట్ల వెంకన్న, గోగుల యాదగిరి, దాసర్ల దుర్గమ్మ, ఎర్రబోతు పద్మ, డి.శాంతి, బంటు రాజేశ్వరి, ఎస్‌కె.షమీం, మట్టయ్య, రహీం పాల్గొన్నారు.



## ప్రపంచ ఫిజియోథెరఫీ దినోత్సవం

**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా సోమవారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డా. సునీల్ కుమార్ సౌజన్యంతో ఉచిత క్యాంపును నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ వెంకట్‌రెడ్డి, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌విటిలు సభ్యులతో కలిసి క్యాంపును ప్రారంభించారు. ఈ ఉచిత క్యాంపు ద్వారా సుమారు 69 మందికి ఉచితంగా ట్రీట్మెంట్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, వెంకన్న, సురేష్, భాస్కర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, వెంకటేష్, చైతన్య, గోపి, ఏడుకొండలు, సందీప్, రమేష్, స్వాతి, ఖాసిం పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఇంచార్జ్ ఎంపీడీవో సంగీత ఆధ్వర్యంలో ఎంపీటీసీల డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ జాబితా,ఎన్నికల కార్యాచరణపై మండల స్థాయిలో ఉన్న వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశమునకు రాజకీయ ప్రతినిధులు పలు పార్టీలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో సోమవారం కొప్పిశెట్టి సత్తిబాబు ఇంట్లో వంట గ్యాస్ సిలెండర్ పెద్ద శబ్దంతో పేలి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సిలిండర్ పేలి ఇంట్లోని వస్తువులు, బంగార, వెండి, దుస్తులు, బియ్యం తదితర వస్తువులు, గడ్డివాము పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయి. సుమారు రూ.6లక్షల మేరా ఆస్థినష్టం సంభవించిందని బాధితుడు సత్తిబాబు తెలిపారు. రోజువారి కూలీ చేసుకోని జీవనం సాగిస్తున్నామని, ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించాలని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరి సంఘటన స్థలాన్ని పరిశీలించి సత్తిబాబును పరామర్శించి రూ.50వేల ఆర్థిక సహా యం అందించాడు. అండగా ఉంటానని హామి ఇచ్చారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడికి అరుదైన శస్త్ర చికిత్స



**ప్రజాపక్షం/నందికొండ:** అత్యాధుని క ఎక్స్రానల్ ఫిక్సేషన్, ఫిమోరల్ పాప్లిటియల్ బైపాస్ సర్జరీ ద్వారా శరీరంలో రక్తప్రసరణను పునరుద్ధరించి రోగి ప్రాణాలను, అతని పూర్తి కాలును కాపాడినట్లు మలక్ పేట, యశోదా ఆసుపత్రి వైద్య బృందం వెల్లడించారు. సోమవారం స్థానిక విజయ్ విహార్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ పరిసర ప్రాంతమైన తెట్టెకుం ట గ్రామానికి చెందిన మోకరాల పవన్ నాగార్జునసాగర్ బుద్ధవనం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అతని ఎడమతోడ విరిగిపోవడంతో పాటు ఫమోరల్ ఆర్టరి చీలిక వలన పూర్తిగా రక్తప్రసరణ ఆగిపోయి ప్రాణాంతక పరిస్థితి ఏర్పడిందని అది కూడా రోడ్డు ప్రమాదం జరిగి ఆరు గంటల తర్వాత అతను తమ వద్దకు వచ్చాడని. ఇది సవాళ్లతో కూడిన ట్రామా కేసు కావడం అందులో రోగి ప్రాణానికి ముప్పు వాటిల్లే పరిస్థితి ఉండటంతో వాస్కులర్ సర్జన్ డాక్టర్ రంజిత్ కుమార్ ఆనందసు, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రఫుల్ కిలారు, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ వి. చంద్రమౌళి ఈ కేసును సవాలుగా స్వీకరించి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రోగికి కాలి ఎముక విరుగడం మాత్రమే కాక, ఫీమోరల్ ఆర్టరీ పూర్తిగా చీలిపోవడంవల్ల ప్రాణానికి ముప్పు వాటిల్లే పరిస్థితి ఉండటంతో వెంటనే ముగ్గురు డాక్టర్లు సంయుక్తంగా కలసి అరుదైన అత్యాధునిక వాస్క్యులర్ బైపాస్, ఆర్థోపెడిక్ స్టెబిలైజేషన్, ప్లాస్టిక్ రీకన్స్ట్రక్షన్, చివరగా ఇంప్లాంట్ ఫిక్సేషన్ ఇవన్నీ విజయంతంగా చేయడం వల్లే రోగి ప్రాణాన్ని, కాలును రక్షించగలిగామని తెలిపారు. త్వరలోనే రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి పూర్తిగా భరోసాను కల్పిస్తూ ఈ అత్యాధునిక శాస్త్ర చికిత్స గురించి సాగర్ లో ఒక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట యశోద హాస్పిటల్ డైరెక్టర్ గోరుగంటి పవన్, యూనిట్ హెడ్ కే శ్రీనివాసరెడ్డి జనరల్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటరు జాబితాలపై సమావేశం



**ప్రజాపక్షం/నల్లగొండ:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రాదేశిక నియోజకవర్గాల వారిగా ముసాయిదా పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాను, మండల ప్రజా పరిషత్తు కార్యాలయాలు, జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయాలలో ప్రచురించినట్లు జిల్లా పరిషత్ సీఈఓ శ్రీనివాసరావు తెలిపారు.ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా,ఓటరు జాబితాలను ఈనెల 6న ప్రచురించిన నేపథ్యంలో సోమవారం అయన తన చాంబర్ లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ముసాయిదా జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 33 మండలాలకు 33 జెడ్పిటిసిలు,33 ఎంపీపీలు ఉన్నాయని, 353 ఎంపీటీసీలు ఉన్నాయని, మొత్తం 1956 పోలింగ్ కేంద్రాలు ఉండగా, పది లక్షల 73,506 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల పై ఈ నెల 6 నుండి 8 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 9 న అభ్యంతరాల పరిష్కారం , 10 న తుది ఓటరు జాబితాను, పోలింగ్ కేంద్రాల జాబితాను మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ లలో ప్రచురించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాలు, ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కోరారు. ఈ సమావేశానికిసమావేశానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సిపిఐ నుండి శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నుండి గుమ్మల మోహన్ రెడ్డి, లింగస్వామి,పి మోహన్ రెడ్డి, ఎం వెంకటేశం,పిచ్చయ్య ,ఎస్‌కేఆర్ అన్సారి,ఏ రవీందర్,భీమ్ ప్రసాద్,కిరణ్,మల్లికార్జున్, రఫీ, సిపిఐఎం నుండి పీ. నర్సిరెడ్డి ఉన్నారు .



## ఓటరు జాబితాపై రాజకీయ పార్టీలతో సమావేశం

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ ఉమేష్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితా,పోలింగ్ కేంద్రాల ముసాయిదా రాజకీయ పార్టీల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మాండల వ్యాప్తంగా మొత్తం ఓటర్ల సంఖ్య 43,772,అందులో స్త్రీలు:22,263, పు:21,508,మొత్తం ఎంపీటీసీలు:15,జడ్పీటీసీ: 1,నార్కట్ పల్లి ఎంపీటీసీ లు మూడు, అందులో (1)3,332,(2) 2790,(3)2,868, మొత్తం:83 పోలింగ్ కేద్రాలను ఏర్పాటు చేశామని,వచ్చిన వారిలో ఏలాంటి సందేహాలు లేకుండా వాళ్ళ ఉద్దేశలేను తెలిపారని ఎంపీడీఓ ఉమేష్ అన్నారు.ఈ సమావేశంలో ఎంపీవో సుధాకర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెర్రీపోతుల భరత్ గౌడ్,సీపీఎం జిల్లా నాయకులు చింతపల్లి బయ్యన్న,చేర్కు పెద్దులు,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పుల్లెమ్లా వెంకట్ గౌడ్,గెల్లీ మల్లేష్ యాదవ్,జనసేన పార్టీ మండల నాయకుడు మర్రిద్దు శివకృష్ణ, మేడబోయేనా అశోక్, నడిగోటి సురేష్,సోమనబోయిన సురేష్,సోమనాబోయిన పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన గ్రామ పరిపాలన అధికారులు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ తహసీల్దార్ పరిధిలో 15 క్లస్టర్లకు 16 మంది గ్రామ పరిపాలన అధికారులు సోమవారం తహసీల్దార్ ఎస్.సురేష్‌కుమార్ సమక్షంలో విధుల్లో చేరారు. మిర్యాలగూడ మండలంలో 46 గ్రామపంచాయతీలు, 24 రెవెన్యూ గ్రామాలు ఉండగా వాటిని 15 క్లస్టర్లుగా ఏర్పాటు చేసి గ్రామ పాలన అధికారులను నియమించామని తహసీల్దార్ తెలిపారు. క్లస్టర్‌లోని గ్రామాల్లో భూభారతి తదితర సమస్యలను జీపీవోల ద్వారా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డీటీ రజని కాంత్, సీనియర్ అసిస్టెంట్ ఎంఏ.మతీన్, ఆర్‌ఐలు రామకృష్ణ, కృష్ణయ్యలు పాల్గొన్నారు.

## పోలీసులు చట్టాన్ని అతిక్రమిస్తుండ్రు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కాంగ్రెస్ వారికి కొమ్ముకాస్తూ ఏకపక్షంగా,బిఆర్ఎస్ వారిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆరోపించారు. గణేష్ నిమజ్జన యాత్రపై జరిగిన గలాటపై సోమవారం నల్లగొండ డిఎస్‌పి ని కలిసి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నిన్న రాత్రి గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన చిన్న గలాటా సందర్భంగా ఘర్షణ పడ్డ ఇరు వర్గాల వారు కూడా వారికి వారు సమదాయించుకొని వెళ్ళిపోగా టూటౌన్ సిఐ, ఎస్ఐ నార్కట్ పల్లి కి చెందిన వారిని బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి వారిని బెదిరించి కేసు పెట్టి వారిని రాత్రి నుండి టూ పోలీస్ స్టేషన్ లాకప్ లో పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, చిత్ర హింసలకు గురి చేస్తున్నారన్నారు. తక్షణమే వారిపై పెట్టేసిన కేసును వెంటనే విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,మాజీ కౌన్సిలర్ కొందూరు సత్యనారాయణ,దేప వెంకట్ రెడ్డి, కందుల లక్ష్మయ్య,బడుపుల శంకర్, గుండెబోయిన జంగయ్య, మామిడి పద్మ, విజయ,రవిచంద్ర, అనిల్ ఉన్నారు.



# వలిగొండ ఎంపిడిఓపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ ముసాయిదా సమావేశానికి సిపిఐ పార్టీని ఆహ్వానించలేదనీ, స్వతంత్ర దినోత్సవ వేడుకలలో కూడా ఆహ్వానించలేదనీ సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత నిర్ణయాలు తీసుకుంటూ గతంలో ఎన్నడూ లేని విధంగా సొంత పోకడలను అవలంబిస్తున్న ఎంపీడీవో పై ఉన్నత అధికారులు, ఎలక్షన్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వీరమ్మ కుటుంబానికి సాయం



ప్రజాపక్షం/నార్కట్ పల్లి: నార్కట్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆవాస గ్రామమైన చౌటబావి గ్రామానికి చెందిన సోమ నర్సిరెడ్డి వెంకటరెడ్డి ల మాతృమూర్తి వీరమ్మ అకాల మరణం చెందిగ వారి మృతదేహానికి మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. శ్రద్ధాంజలి ఘటించిన వారి లో జక్కల వెంకన్న, ముక్కెర మహేష్ ముంత పాపయ్య దూదిమెట్ల వెంకటేశ్వర్లు తెలుసూరి నరసింహ సోమ లక్ష్మారెడ్డి సోమరాంరెడ్డి సోమ సత్తిరెడ్డి సోమ గోపాల్ రెడ్డి సోమ సుధాకర్ రెడ్డి పుట్టయ్య వెంకటరెడ్డి సోమ వెంకటరెడ్డి సోమ నర్సిరెడ్డి సోమ గోపాల్ రెడ్డి సామవెంకటరెడ్డి పాల్గొన్నారు.

# బిఎస్‌పి నూతన రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు



ప్రజాపక్షం/నార్కట్ పల్లి: తెలంగాణ రాష్ట్ర బిఎస్పి రాష్ట్ర నూతనంగా నియమింపబడిన ఇబ్రాహీం శేఖర్ ను రాష్ట్ర నాయకులు కత్తుల కాన్షీరామ్ సోమవారం కలిసి శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన అధ్యక్షుడు ఇబ్రాహీం శేఖర్ నాయకత్వంలో తెలంగాణ బిఎస్పి మరింత బలంగా ఎదుగుతుందని, అన్ని కులాల ఐక్యతతో, మాయావతి ఆశయాల సాధనలో పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు.బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి మాయావతి స్వయంగా తెలంగాణ రాష్ట్ర బహుజన్ సమాజ్ పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షునిగా ఇబ్రాహీం శేఖర్ని నియమించడం పార్టీ కి నూతనోత్సవన్ని కల్గించిందన్నారు.

# మండల మహాసభను విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/తుర్కపల్లి :గీత కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న తుర్కపల్లి మండల కేంద్రంలోగల రంగ శంకరయ్య గౌడ్ రంగా కన్వెన్షన్ హాల్లో జరిగే కల్లు గీత కార్మిక సంఘం 9వ మండల మహా సభను విజయవంతం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షుడు మారగోని శ్రీరాంమూర్తి గౌడ్ పిలుపునిచ్చారు. కొక్కొండ లింగయ్య గౌడ్, ఎరుకల వెంకటేష్ గౌడ్, నర్సింహులు గౌడ్, దొంకేన కిష్టయ్య పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/బొమ్మలరామారం : ఉచిత వైద్య శిబిరాలతో గ్రామీణ ప్రాంత పేదలకు ఉచిత వైద్యం అందజేయడమే లక్ష్యమని భువనగిరి డిసిపి అక్షాంశ్ యాదవ్, ఏసిపి రాహుల్ రెడ్డి అన్నారు. మండలంలోని జలాల్ పూర్ జడ్పీ హైస్కూల్లో సోమవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్‌కెఎస్‌సి), రాచకొండ పోలీస్ కమిషనరేట్తో కలిసి, ఆర్‌కెఎస్‌సి ఛైర్మన్ జి.సుధీర్ బాబు మార్గదర్శకత్వంలో, వైస్ ఛైర్మన్ పి.సుధాకర్ మెగా హెల్త్ క్యాంప్ పెట్టడం జరిగిందన్నారు. శిబిరంలో విశిష్టమైన వైద్యసేవలను అందిస్తున్న ఆసుపత్రులు బసవతారక ఆసుపత్రి క్యాన్సర్ స్క్రీనింగ్, అల్ట్రాసౌండ్, మమోగ్రామ్, జనరల్ ఫిజీషియన్ గైనకాలజీ, సొలిస్ ఐ కేర్ ఆసుపత్రి కంటి పరీక్షలు, మా ఆసుపత్రి చెవి, ముక్కు, గొంతు పరీక్షలు, స్మైల్ డెంటల్ ఆసుపత్రి దంత పరీక్షలు, మౌత్ క్యాన్సర్ స్క్రీనింగ్ జీనియా ఆసుపత్రి, కార్డియాలజీ, రాండమ్ బ్లడ్ షుగర్ టెస్టులు ఆసుపత్రుల వైద్యులు సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. వైద్య శిబిరాలలో ఆధునిక పరికరాలతో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాజేశ్, భువనగిరి సీఐ చంద్రబాబు, ఎస్సై శ్రీశైలం, ఎంఈఓ రోజా రాణి, ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి టిఎల్ఎం మేళా



ప్రజాపక్షం/మోటకొండూర్ : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో సోమవారం టిఎల్ఎం ఎంఈఎల్ఏ 2025 కార్యక్రమాన్ని మండల విద్యాధికారి కె.రఘురాం రెడ్డి, స్థానిక మండల సబ్ ఇన్స్పెక్టర్ అశోక్తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి కె.రఘురాం రెడ్డి మాట్లాడుతూ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం)తో విద్యాబోధన చాలా సులభతరం అవుతుందని విద్యార్థుల్లో నేర్చుకునే ఆసక్తి పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాల్గొన్న స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ టిఎల్ఎం మేళా చాలా బాగుందని విద్యార్థులకి బోధించడం చాలా సులువుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాల నుండి తీసుకువచ్చిన టిఎల్ఎంలను చక్కగా ప్రదర్శించారు. ఈ మేళాలో 5 అంశాల నుండి ప్రథమ, ద్వితీయ ప్రదర్శన కనపరిచిన 10 పాఠశాలలను గుర్తించి జ్ఞాపికలను ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ టిఎల్ఎం మేళాలో ప్రదర్శించిన బోధనోపకరణాలను స్థానిక ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత రుణమాఫీ అమలు చేయాలని కోరుతూ వినతి



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి చేనేత కార్మికులకు ప్రకటించిన రుణమాఫీ వెంటనే అమలు చేయాలని చేనేత సమస్యలపై స్పందించాలని కోరుతూ చేనేత జౌళి శాఖ ఏడీని చేనేత జన సమాఖ్య నాయకులు సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ముఖ్యంగా చేనేత రుణమాఫీ అని ప్రకటించి 13 నెలలు గడిచిన రుణమాఫీకి నోచుకోలేదని అదేవిధంగా సిల్క్ నూలు ధరలు విపరీతంగా పెరిగి నేసిన వస్త్రానికి గిట్టుబాటు లేక చేనేత కళాకారులు ఇబ్బందులకు గురవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రుణమాఫీ చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలి విజ్ఞప్తి చేశారు. పోచంపల్లి కేంద్రంగా వస్త్రాల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తయారైన వస్త్రాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత జన సమాఖ్య జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు వడ్డేపల్లి విష్ణు, జిల్లా చేనేత జన సమాఖ్య అధ్యక్షులు కర్నాటి పురుషోత్తం, ఉపాధ్యక్షులు రాపోలు సత్యనారాయణ, మిర్యాల నాగార్జున కూరపాటి అంజయ్యలు పాల్గొన్నారు. తక్షణమే పరిష్కరించని ఎడల మరో ఉద్య మం చేపడతామని లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు.

# ఓటర్ల జాబితాపై సమీక్ష

ప్రజాపక్షం/తుర్కపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీఓ లెంకల గీతారెడ్డి, ఎంపీడీఓ అధ్యక్షతన జడ్పీటీసి, ఎంపిటిసి పోలింగ్ స్టేషన్ల, ఓటర్ల జాబితాపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, ధనావత్ శంకర్ నాయక్, చాద భాస్కర్ రెడ్డి, ఎరుకల వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు పరమేష్ యాదవ్, గిద్దె కరుణాకర్, బీజేపీ నాయకులు మేకల శ్రీనివాస్ యాదవ్, బి.కనకయ్య, సీపీఎం పోతరాజు జహంగీర్, సీపీఐ సిలివేరు దుర్గయ్య, కలకుంట్ల సత్యనారాయణ, ఎంపీఓ డి.వెంకటేశ్వర్లు, యం.పి.ఓ, పర్యవేక్షకులు, జె.వినోద్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పి.ప్రవీణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# బాధితులకు అండగా ఉంటాం

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజాసమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్‌పి కె నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఫిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్టపరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## ఆత్మకూర్(ఎస్) పోలీస్ స్టేషన్‌ను తనిఖీ



ప్రజాపక్షం/సూర్యాపేట (ఆత్మకూర్(ఎస్) : పోలీసు కార్యాలయాల తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్‌పి కె నరసింహ సోమవారం ఆత్మకూర్(ఎస్) పోలీసు స్టేషన్‌ను సందర్శించి సిబ్బంది పరేడ్‌ను పరిశీలించారు. సిఐ రాజశేఖర్, ఆత్మకూర్ స్టేషన్ సిబ్బంది స్వాగ తం తెలుపగా, ముందుగా స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించి పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి బరోసా కల్పించారు. ఫిర్యాదులపై వేగంగా స్పందించి ప్రాథమిక విచారణ త్వరగా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను తనిఖీ చేసి పోలీసు స్టేషన్ మ్యాప్‌ను, గ్రామాల హద్దులను, కేసు ఫైల్స్‌ను, కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్, కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను ఆయన పరిశీలించారు.

# ఓటర్ జాబితా విడుదల

ప్రజాపక్షం/బీబీనగర్ : త్వరలోనే జరగబోయే మండల పరిషత్, జిల్లా పరిషత్ సభ్యుల ఎన్నికల సంబంధించిన ఓటర్ జాబితాను మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వై.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం ఓటర్ల జాబితా పై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఓటర్ లిస్టులో తమ పార్టీకి సంబంధించిన కార్యకర్తల పేర్లు నమోదు లేనట్లయితే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కాశపాక దయాకర్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సదానందం గౌడ్, కార్యాలయ సూపరిండెంట్ హరి శివకుమార్ పాల్గొన్నారు.

# యూరియా కోసం అన్నదాత గోస

ప్రజాపక్షం /నిడమనూరు: నాట్లు వేసి నెల గడుస్తున్న ఒక్కసారి కూడా యూరియా వే అని రైతు ఒకరు.. పక్క రైతు వద్ద యూరియా బదులు తెచ్చి పంటను కాపాడుకునే ప్రయత్నం ఒక రైతుది...బదులు తెచ్చిన రైతుకు మళ్లీ సర్దుబాటు చెయ్యకపోతే మాట పోతుందని మరో రైతు మథనం...ఇలా ఎంతో మంది రైతులు ఈ సీజన్లో యూరియా కోసం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల వద్ద అర్ధరాత్రి నుండి లైన్ లో నిలుచుండి యూరియా కోసం అన్నదాత హరిగోస తీస్తున్న తీరు హృదయ విధారాకమని చెప్పక తప్పదు. అధికారులు ఇకనైనా యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఎరువుల దుకాణాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్న యూరియా ధరలు కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

